


# డిజిటల్ స్కాలర్‌తో వీఐటీ ఎంవోయూ

**అమరావతి, ఆంధ్రప్రభ :** రాష్ట్రంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ వీఐటీ అమరావతి డిజిటల్ మార్కెటింగ్ సేవలలో దిగ్గజమైన ఎకోవీఎంఈ అనుబంధ సంస్థ అయిన డిజిటల్ స్కాలర్‌తో ఒక ఒప్పందం చేసుకుంది. బుధవారం జరిగిన ఈ ఒప్పందంలో వీఐటీ వైస్ ఛాన్సలర్ కోటా రెడ్డి, డిజిటల్ స్కాలర్స్ సంస్థ ప్రతినిధులు ఎంవోయూలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వీఐటీ వైస్ ఛాన్సలర్ కోటా రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ స్కాలర్ మార్కెటింగ్ విద్యను అందించే సంస్థ అని తెలిపారు. మెషిన్ లెర్నింగ్ వంటి అవసరమైన మార్కెటింగ్ పరిజ్ఞానాన్ని ఈ సంస్థ అందిస్తుందని తెలిపారు. మార్కెటింగ్‌లో బీబీఏ ప్రోగ్రాంకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. బీబీఏ డిజిటల్ మార్కెటింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే వీఐటీ బిజినెస్ స్కూల్ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించేందుకు డిజిటల్ స్కాలర్‌తో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ స్కూల్ డీన్ డాక్టర్ జయవేలు, ఎకోవీఎంఈ సీఈవో సౌరవ్ జైన్, వీఐటీ రిజిస్ట్రార్ డాక్టర్ సీఎల్వీ శివకుమార్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.